క్లుప్తంగా

వైభవంగా నగర సంకీర్తన



ఊరేగింపు నిర్వహిస్తున్న భక్తులు

జహీరాబాద్ టౌన్: పట్టణంలోని పద్మశాలి భవన్‌లో నగర సంకీర్తన కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధికసంఖ్యలో పాల్గొని భగవనామస్మరణ చేశారు. తెల్లవారుజామున పద్మశాలి భవనానికి చేరుకుని భజనలు, కీర్తనలు ఆలపిస్తూ పట్టణంలో పాదయాత్ర నిర్వహించారు. పద్మశాలి భవనం నుంచి ప్రారంభమైన పాదయాత్ర ప్రధాన రహదారి గుండా కొనసాగింది. అనంతరం నిర్వాహకులు భక్తులకు ఫలహారం అందజేశారు.

ఆ నాలుగు గ్రామాలను విలీనం చేయాలి



ఎమ్మెల్యే మదన్‌రెడ్డితో ప్రజాప్రతినిధులు

హత్నూర(సంగారెడ్డి): మండలంలోని షేరఖాన్‌పల్లి, నాగరం, రొయ్యపల్లి, ఆక్వాచగూడ గ్రామాలను జిన్నారం మండలంలో విలీనం చేయాలని ఎమ్మెల్యేలు మదన్‌రెడ్డి ఆదివారం ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు ప్రజలు కలిసి వినతిపత్రం అందజేశారు. అదే విధంగా పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డికి ఫొన్‌లో గ్రామాల విలీనంపై వివరించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ మండల కేంద్రమైన హత్నూరకు తమ గ్రామం 25 కిలోమీటర్ల దూరం ఉందని, జిన్నారం మండల కేంద్రం మా గ్రామాలకు ఐదు కిలో మీటర్లు ఉండటంతో జిన్నారం మండలంలో విలీనం చేయాలని కోరగా గ్రామాల విలీనంపై ఎమ్మెల్యేలు మదన్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి సానుకూలంగా స్పందించి హామీని ఇచ్చినట్టు తెలిపారు. షేరఖాన్‌పల్లి సర్పంచ్ లక్ష్మీనారాయణ, రొయ్యపల్లి సర్పంచ్ విజయలక్ష్మీవితల్, ఎంపీటీసీ మచ్కురి బాషమ్మ అగమయ్య, షేరఖాన్‌పల్లి 4వ వార్డుమెంబర్ శివరాజ్, బీఆర్ఎస్ యువ నాయకులు శివరామకృష్ణ, సంజీవ, శ్రీనివాస్, శ్రీశైలంగౌడ్, కృష్ణస్వామి, గోపి, బాలేష, రాకేష్, మహేష్ పాల్గొన్నారు.

ముమ్మరంగా రోడ్డు పనులు



రోడ్డు పనులు పరిశీలిస్తున్న నాయకులు

నారాయణఖేడ్: పట్టణ శివారులోని పంచగామ కమాన్ నుంచి నారాయణఖేడ్ మండలం పంచగామ, మనూరు మండలం రాణాపూర్, తుమ్నూర్‌ల మీదుగా బోరంచ వరకు రూ.4.25కోట్లతో నిర్మిస్తున్న రోడ్డు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ రోడ్డు పూర్తయితే ఖేడ్, మనూరు మండలాల్లోని పలు గ్రామాలతో పాటు బోరంచలోని నల్లపోచమ్మ ఆలయానికి రాకపోకలు సాగించే భక్తులకు ఉపయుక్తంగా ఉంటుంది. రోడ్డు పనులను ఆదివారం కల్హేర్ జెడ్పీటీసీ నర్సింహారెడ్డి, ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి తనయుడు బీఆర్ఎస్ నాయకులు రోషన్‌రెడ్డి, నియోజకవర్గ కురుమ సంఘం ఉపాధ్యక్షులు మల్గొండ తదితరులు పరిశీలించారు. పనులు నాణ్యతతో చేపట్టాలని గుత్తేదారుకు సూచించారు.

ఘనంగా గంగమ్మతల్లికి పూజలు



గంగామాత పూజకు వెళ్తున్న మత్స్యకారులు

రాయికోడ్(అందోల్): మండలంలోని ఇందూర్ గ్రామంలో ఆదివారం గ్రామ మత్స్యకారుల సంఘం ఆధ్వర్యంలో గంగమ్మ తల్లికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. గ్రామం నుంచి డప్పు చప్పుళ్ల మధ్య తెప్పలను ఎత్తుకుని గ్రామ శివారులోని చెరువు వద్దకు వెళ్లి గంగమ్మ తల్లికి పూజలు చేసి తెప్పలను వదిలి నైవేద్యాన్ని, దీపాలను సమర్పించారు. పాడి, పంట, మత్స్యవృత్తి లాభసాటిగా సాగాలని ఆకాంక్షించారు. అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, మత్స్యకారులు, భక్తులు పాల్గొన్నారు.

విరాళం అందజేత

నారాయణఖేడ్: పట్టణంలోని చారిత్రాత్మక శ్రీరామమందిరం ఆవరణలో దాతల సహకారంతో నిర్మిస్తున్న శ్రీసీతారాముల కల్యాణ మంటపానికి ఖేడ్ పట్టణానికి చెందిన హెడ్‌కానిస్టేబుల్ కురుమ వెంకటేశం ఆదివారం రూ.17,100 విరాళం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ బాధ్యులు శాతం పాండు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో బోనాలు

- అమ్మవార్లకు ప్రత్యేక పూజలు
- ఆకట్టుకున్న పోతరాజుల విన్యాసాలు
- భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు



నారాయణఖేడ్: బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు



రామచంద్రాపురంలో..

రామచంద్రాపురం(పటాన్‌చెరు) బీహెచ్‌ఈఎల్, రామచంద్రాపురం, భారతినగర్ డివిజన్, తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన బోనాల పండగలో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ వెన్నవరం భూపాల్‌రెడ్డి, కార్పొరేటర్‌లు పుష్పనగేష్, వెన్నవరం సింధుఆదర్శ్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకురాలు గోదావరి అంజిరెడ్డి పాల్గొన్నారు. 6వవార్డులో కౌన్సిలర్ జ్యోతి శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల పండగలో తెల్లాపూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ లలితాసోమిరెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

నారాయణఖేడ్: పట్టణంలోని మహంకాళీనగర్‌లో ముత్యాలపోచమ్మ, ఖేడ్ జంట గ్రామం మంగల్‌పేట్‌లో ఆరెల్లి మైసమ్మ ఆలయాల్లో ఆదివారం బోనాల పండగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవార్లకు బోనాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

జహీరాబాద్: పట్టణంలోని రాంనగర్‌లో నిర్వహించిన బోనాల పండగలో ఎంపీపీ అధ్యక్షుడు గిరిధర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఉజ్వల్‌రెడ్డి, భీమయ్య, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహారెడ్డి, కండెం నర్సింహులు, శుక్లవర్ధన్‌రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

సంగారెడ్డి టౌన్: సంగారెడ్డి పట్టణంలో బోనాల పండగను ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్వతి సంగమేశ్వర దేవాలయం, తాళ్లపల్లి రోడ్డులోని దుర్గమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించి బోనాలను సమర్పించారు. ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు పులిమామిడి రాజు, డీసీసీబీ వైస్‌చైర్మన్ పట్నం మాణిక్యం, సతీష్, ముదిరాజ్ సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

జహీరాబాద్ టౌన్: జహీరాబాద్, మొగుడంపల్లి మండలాల్లో బోనాల పండగను ఘనంగా బూచినెల్లి గ్రామంలో నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో బీఆర్ఎస్ నాయకుడు, జీకాట్ ఎండీ ఢిల్లీ వసంత్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

న్యాల్‌కల్(జహీరాబాద్): మండల పరిధిలోని తాట్‌పల్లిలోని భవానీమాత, హద్నూర్‌లోని మహంకాళి, ముత్యాల పోచమ్మ అమ్మవార్లకు బోనాలు సమర్పించారు. నాయకులు, ప్రజాపత్రినిధులు ఢిల్లీ వసంత్, భాస్కర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, సుభాష్ పాల్గొన్నారు.

పటాన్‌చెరు: అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని మంజీర కాలనీ, ఇక్రిసాట్‌కాలనీ, రాఘవేంద్రనగర్ కాలనీలలో నిర్వహించిన బోనాల జాతరలో నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కాట శ్రీనివాస్‌గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనను ఘనంగా సన్మానించారు.



జహీరాబాద్‌లో..



జహీరాబాద్ టౌన్‌లో..

సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్‌గౌడ్, మున్సిపాలిటీ ప్రెసిడెంట్ శశిధర్‌రెడ్డి, కౌన్సిలర్ మున్నా, జనరల్ సెక్రటరీలు మహేష్, రమేష్, నాయకులు పాల్గొన్నారు.

ఝరాసంగం(జహీరాబాద్): మండల కేంద్రంతో పాటు మేదపల్లి తదితర గ్రామాల్లో బోనాల పండుగను వైభవంగా నిర్వహించారు. సర్పంచ్ జగదీశ్వర్, ఎంపీటీసీ రజనిప్రియ సంతోష్‌కుమార్ పాటిల్, మాజీ సర్పంచ్ రుద్రప్పపాటిల్, యువజన కాంగ్రెస్ విభాగం జిల్లా అధ్యక్షుడు ఉదయ్‌ంకర్‌పాటిల్ పాల్గొన్నారు.

జిన్నారం(పటాన్‌చెరు): మండలంలోని ఆయా గ్రామాల్లో ఆదివారం బోనాల పండగను ఘనంగా నిర్వహించారు. జిన్నారంలో విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో అమ్మవార్లకు బోనాలను సమర్పించారు. గుమ్మడిదల మండలంలోని దోమడుగు, బొంతపల్లి గ్రామాల్లో నిర్వహించిన బోనాల ఉత్సవాలకు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి హాజరై పూజలు నిర్వహించారు. జిన్నారంలో నిర్వహించిన బోనాల పండగలో ఎంపీపీ రవీందర్‌గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు వడ్డెకృష్ణ పాల్గొని పూజలు చేశారు.



న్యాల్‌కల్‌లో..



పటాన్‌చెరు: కాట శ్రీనివాస్‌గౌడ్‌ను సన్మానిస్తున్న ఆలయ నిర్వాహకులు



జిన్నారం: విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో..

దొంగతనాల నియంత్రణపై అవగాహన

రామచంద్రాపురం(పటాన్‌చెరు): రామచంద్రాపురం పట్టణంలో నిర్వహించిన బోనాల పండుగ సందర్భంగా ఆదివారం ఆలయాల వద్ద దొంగతనాల నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐలు వెంకటేశ్, శశికాంత్‌రెడ్డి, నరసింహులు మాట్లాడుతూ భక్తులు విలువైన వస్తువులను పోగొట్టుకోకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు.



ప్రచార వాహనంతో అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐలు

హామీల అమలులో బీఆర్ఎస్ విఫలం

నర్సాపూర్: ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ నాయకులు ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలం చెందారని తెలంగాణ పీసీసీ ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి ఆరోపించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అమలుకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తుందన్నారు. పేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లు ఎక్కడ ఇవ్వలేదని, దళితులకు మూడెకరాల భూమి ఇవ్వలేదని విమర్శించారు.

సంక్షిప్త వార్తలు

◆ **బాధితుడికి పరామర్శ**

నారాయణఖేడ్: మండలంలోని హంక్రాన (జి) గ్రామానికి చెందిన రావుల వెంకట్‌రెడ్డికి ఇటీవల గుండెపోటు రావడంతో చికిత్స పొంది ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న విగ్రాం రామాగౌడ్ పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్టు చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్ ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆయన వెంట ట్రస్టు సభ్యులు అంజాగౌడ్, హన్మంతు, కృష్ణమూర్తి, కృష్ణాగౌడ్, మహేష్, నాగరాజు ఉన్నారు.

◆ **ప్రత్యేక అలంకరణలో రేణుక ఎల్లమ్మ**



పటాన్‌చెరు టౌన్: ప్రత్యేక అలంకరణలో రేణుక ఎల్లమ్మ భక్తులకు దర్శనమిచ్చింది ఆషాడమాసం చివరి ఆదివారం కావడంతో అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకోవడానికి వివిధ గ్రామాల నుంచి భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా పటాన్‌చెరు పట్టణంలోని పోచమ్మ ఆలయం, మంజీరా క్యాంపస్‌లోని పెద్దమ్మతల్లి ఆలయంలో భక్తులు పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి బోనాలు సమర్పించారు.

◆ **హైదరాబాద్ తరలిన ఓంశాంతి సభ్యులు**



నారాయణఖేడ్: హైదరాబాద్‌లోని మౌంట్‌ఆఫ్‌లో ఆదివారం నిర్వహించిన ప్రవచనాల కార్యక్రమంలో పాల్గొనేందుకు నారాయణఖేడ్ నుంచి ఓంశాంతి సభ్యులు ఉదయం బయలుదేరారు. ఖేడ్ పరిధిలోని వివిధ గ్రామాల నుంచి ఖేడ్‌లోని సంస్థ కార్యాలయానికి చేరుకుని ఇక్కడి నుంచి పలువాహనాల్లో తరలివెళ్లారు. వెళ్లినవారిలో సంగమేశ్‌పాటిల్, శివారెడ్డి, మల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

◆ **వాల్‌పోస్టర్ ఆవిష్కరణ**

నారాయణఖేడ్: జాయింట్ ఫోరం ఫర్ రెస్టోరేషన్ ఆఫ్ ఓల్డ్ పెన్షన్ స్కీం ఆధ్వర్యంలో ఈ నెల 23న హైదరాబాద్‌లో కన్వెన్షన్‌ను నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఛలో హైదరాబాద్ పేరిట ముద్రించిన వాల్‌పోస్టర్‌ను ఆదివారం నారాయణఖేడ్‌లో వివిధ ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు, ఉపాధ్యాయులు కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

◆ **బీఎస్పీ బలోపేతానికి కృషి చేయాలి**

నారాయణఖేడ్: బీఎస్పీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు నటరాజు అన్నారు. మండల పరిధిలోని బాణాపూర్‌లో ఆదివారం ఆ పార్టీ డివిజన్ స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నటరాజ్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమం బీఎస్పీతోనే సాధ్యమన్నారు. సమావేశంలో నాయకులు పండరి, భీమన్న, పుప్పాల అశోక్, డేవిడ్, శంకర్, రాము, తుకారాం, మోహన్, సాయిలు పాల్గొన్నారు.

◆ **ఘనంగా శిఖర ప్రతిష్ఠ**



సదాశివపేట రూరల్(సంగారెడ్డి): మండల పరిధిలోని ఇశ్రితాబాద్ గ్రామంలో పోచమ్మతల్లి శిఖర ప్రతిష్ఠ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు సామూహికంగా కలశాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి సమర్పించి మొక్కులను చెల్లించుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రాములు, ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షుడు బలరాం శ్రీనివాస్, గ్రామపెద్దలు బలరాం రామతీర్థం, రాములు, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

యువతరానికి స్ఫూర్తి శివాజీ



ఛత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు: నేటి యువతరానికి స్ఫూర్తి ఛత్రపతి శివాజీ మహారాజ్ అని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. అమీన్‌పూర్ మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి ఆదివారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శివాజీ మహారాజ్ గొప్ప పోరాటయోధుడే కాకుండా గొప్ప పరిపాలనాదక్షుడుగా పేరు పొందారని కొనియాడారు. చరిత్రలో గొప్ప నాయకులుగా కీర్తించబడ్డ మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. నియోజకవర్గంలో శివాజీ విగ్రహాల ఏర్పాటుకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. యువత పెడదారి పట్టకుండా దేశ భవిష్యత్తు నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం గండిగూడెం గ్రామంలో నిర్మిస్తున్న ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులను పరిశీలించారు. పనులను త్వరగా పూర్తిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ దేవానందం, జెడ్పీటీసీ సుధాకర్‌రెడ్డి, దాయర సర్పంచ్ భాస్కర్‌గౌడ్, సీనియర్ నాయకులు రాజు, మల్లేష్, శ్రీకాంత్, గ్రామ పుర ప్రముఖులు, యువకులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కేటాయించాలి

పటాన్‌చెరు టౌన్: పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కేటాయించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎండీ వాజీద్‌అలీ డిమాండ్ చేశారు. ఆదివారం పటాన్‌చెరులో సీపీఎం పట్టణ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వాజీద్ అలీ మాట్లాడుతూ పటాన్‌చెరు, రామచంద్రపురం పట్టణ ప్రాంతాల పేదలు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు దరఖాస్తులు చేసుకోగా నేటివరకూ నియోజకవర్గంలో ఒక్కరికీ కూడా ఇవ్వలేదని వాపోయారు. పోచారం, ఘణపూర్ చౌరస్తా సమీపంలో నిర్మిస్తున్న ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు నాగేశ్వరరావు, అర్జున్, యాక రామచంద్రమూర్తి, సురేష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వాజీద్‌అలీ

బీజేపీని బలోపేతం చేయాలి



కంది: మాట్లాడుతున్న నాయకులు



నారాయణఖేడ్‌లో..

కంది(సంగారెడ్డి): భారతీయ జనతా పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని మాజీ జెడ్పీ చైర్మన్ బాలయ్య పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని పాండురంగాస్వామి ఆలయం ఆవరణలో ఆ పార్టీ అసెంబ్లీ కన్వీనర్ పోచారం రాములు అధ్యక్షతన టిఫిన్ పే చర్చ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలయ్య మాట్లాడుతూ టిఫిన్ పే చర్చ కార్యక్రమం బీజేపీని పటిష్టం చేసేందుకు దోహదపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి రాజేశ్వర్‌రావు దేశ్‌పాండే, మండల నాయకులు పాల్గొన్నారు.

◆ **టిఫిన్ బైఠక్ మన సనాతన సంప్రదాయం**

నారాయణఖేడ్: టిఫిన్ బైఠక్ మన సనాతన సంప్రదాయం అని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జన్‌వాడే సంగప్ప, ఖేడ్ మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి తెలిపారు. నారాయణఖేడ్‌లోని సాయిబాబా లోటస్ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం టిఫిన్‌పే చర్చ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్టీ అనుబంధ సంఘాల బాధ్యులు, నాయకులు, ముఖ్య కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బూత్ స్థాయిలో బీజేపీని బలోపేతం చేయాలన్నారు. టిఫిన్ బైఠక్ కార్యక్రమం కార్యకర్తల్లో మరింత ఉత్సాహాన్ని నింపిందన్నారు. పార్టీ జహీరాబాద్ పార్లమెంట్ కన్వీనర్ రవికుమార్, ఖేడ్ అసెంబ్లీ కన్వీనర్ రజనీకాంత్, కో–కన్వీనర్ మారుతిరెడ్డి, సీనియర్ నాయకులు సుధాకర్, రాజుగౌడ్, పట్నం మాణిక్, బన్సీలాల్ పాల్గొన్నారు.



పిల్లోడిలో పత్తి పంటకు ఎరువు పోసిన రైతు

జోరందుకున్న వ్యవసాయ పనులు

మునిపల్లి(అందోల్): మండలంలోని తాటిపల్లి, పిల్లోడి, పెద్దలోడి, మక్తక్యాసారం, చీలపల్లి, గార్లపల్లి తదితర గ్రామాల్లో రైతులు పత్తి, తదితర పంటలకు కూలీలతో ఎరువులకు వేయిస్తున్నారు. కూలీలు సంచి యూరియాకు రూ.120 నుంచి 150 వరకు కూలి తీసుకుని ఎరువులను చల్లుతున్నారు. దీంతో చేతి నిండా పని దొరుకుతుండటంతో కూలీలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పత్తి పంటలో కలుపు తీయడానికి ఇతర మండలాలు, గ్రామాల నుంచి కూలీలను ఆటో కిరాయి ఇచ్చి మరీ తీసుకువస్తున్నారు. ఎకరాకు రూ.15 వందల నుంచి 2000 చొప్పున కూలీలు పత్తి పంటలో గుత్తకు తీసుకుని కలుపు తీస్తున్నారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఝరాసంగం(జహీరాబాద్): గ్రామ పంచాయతీల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగ, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పంచాయతీల ఉద్యోగులు, కార్మికులు డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు సరైన వేతనం అందించి, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.



సమ్మె నిర్వహిస్తున్న గ్రామ పంచాయతీ ఉద్యోగులు, కార్మికులు